REGD. No. RNL 18 ESTD: 1930 29-6-1990 శుక్రవారం రు. 1-50 లు

జమీన్‌రైతు

కలర్ ఆటో జెరాక్సు
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్సు-నెల్లూరు

సంపుటి: 61 సంచిక 26 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

ఎందుకోసమీ సిఎం డ్రామా?



ఉట్టికెక్కడానికి
శక్తి చాలదు.
స్వర్గానికి నిచ్చెనలు
దేనికయ్యా శీనయ్యా!

శ్రీనివాసులురెడ్డి గొప్ప రాజకీయ చతురుడు. తన రాజకీయ అస్తిత్వం కాపాడుకోవడానికి ఎప్పుడేంచేయాలో బాగా తెలిసినవారు. సిగ్గు బిడియం, ఆత్మాభిమానం వంటి విషయాలలో పెద్ద పట్టింపులు లేనివారు కాబట్టి, నాయకుల కాళ్ళు పట్టి ప్రాధేయపడటానికి, కాళ్ళు గుంజి క్రిందకు పడద్రోయడానికి ఏమాత్రం వెనుకాడేయరు. తిట్టిన నోటితోనే పొగడగలరు; పొగిడిన మరుక్షణం అదే వ్యక్తిని తిట్టగలరు. ఆయన రాజకీయాలెప్పుడూ విలక్షణంగా వుంటాయి.

మా హైదరాబాదు ప్రత్యేక విలేఖరి

చెన్నారెడ్డితో చేదాటి ప్రాయాలొచ్చి మంత్రిత్వం ఊడుతుందా, వుంటుందా అన్న సందేహంలో పడిన సమయంలో తన విలక్షణ రాజకీయ ఎత్తుగడల నైపుణ్యాన్ని మరొకసారి ప్రదర్శిస్తున్నారు. అమెరికా ఆస్పత్రిలో చెన్నారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై డైలీ బులెటిన్లు విడుదలచేస్తూ, ముఖ్యమంత్రిని మార్చివేసుకోవడానికి శత విధాలా ప్రయత్నిస్తుండిన శ్రీనివాసులురెడ్డి, మొన్నొకరోజు ఉన్నట్లుండి పత్రికల వారిని పిల్చి, తాను ముఖ్యమంత్రిత్వానికి పోటీచేయబోతున్నానని ప్రకటించారు. హఠాత్తుగా ఆయన తనను పిల్చి, ఈ ప్రకటన చేయడం పత్రికలవారికి కూడా మింగుడు పడలేదు.

"చెన్నారెడ్డికి కిడ్నీ మార్చారు; నేను వైద్య ఆరోగ్యమంత్రిగా డాక్టర్లను పిల్చి మాట్లాడాను; కిడ్నీ మార్పు జరిగినవ్యక్తి సాధారణ జీవితం గడపడం దుర్లభం; ఆయన పరిపాలనకిక పనికిరారు; అందువల్ల ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డి తొలగింపు ఖాయం; కొత్త ముఖ్యమంత్రిపదవికి నేను పోటీచేస్తాను"- అని చెప్పారాయన. ఆ మరుసటిరోజు కూడా ఈ ప్రకటనను ధృవపరిచారు.

శ్రీనివాసులురెడ్డి ఇంత ఘనంగా ప్రకటించుకున్నప్పటికీ, పత్రికలు దానికి పెద్ద అక్షరాలతో ప్రచురించినప్పటికీ హైదరాబాదు రాజకీయ వాదులెవరూ దాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. అమెరికాకు ఫోను చేసి డాక్టర్ చెన్నారెడ్డికి ఈ విషయం చెప్తే ఆయన పెద్దగా నవ్వారట. ఢిల్లీ నాయకులు సైతం దీన్ని జోకుగా పరిగణిస్తున్నారు.

అయితే శ్రీనివాసులురెడ్డిమాత్రం అంత తేలికగా లేదు. ఎమ్మెల్యేలందరికీ ఫోనుచేసి జరగబోయే నాయకత్వ ఎన్నికలో తనను సమర్థించమని ప్రాధేయపడుతున్నారు. మీరు నాదగ్గరకు రాలేకుంటే నేనే మీ దగ్గరకు వస్తానని చెప్తున్నారు. మంత్రులకు సైతం ఇదే ధోరణిలో ఫోన్లు చేస్తున్నారు. ఎమ్మెల్యేలు వీటన్నింటినీ ప్రేలాపనల క్రింద పరిగణించి నవ్వుకొంటున్నారు.

ఇంతకూ శ్రీనివాసులురెడ్డి ఇంత హఠాత్తుగా ఈ ఎత్తు ఎత్తడానికి కారణమేమిటి? ఆయన వెనుక ఎవరున్నారు? అన్నవి ప్రశ్నలు. చెన్నారెడ్డి అమెరికా నుంచి తిరిగిరాగానే తనను మంత్రిత్వంనుంచి తీసివేయడం ఖాయం కాబట్టి, ఈలోగా కొంత సంచలనం చేస్తే ఆ ప్రమాదం తప్పుతుందని భావించారా? లేక చెన్నారెడ్డి తర్వాత రాబోయే ముఖ్యమంత్రి తనను మంత్రివర్గంలోకి తప్పనిసరిగా తీసుకోవలసిన పరిస్థితులు కల్పించడానికి ప్రయత్నిస్తున్నారా? లేక జనార్దనరెడ్డిని ముఖ్యమంత్రిని కానివ్వకుండా చేయడానికి ఈ పాచిక విసురుతున్నారా? ఈ మూడింట్లో ఏదో ఒకటి నిజమై వుండవచ్చు.

సిఎంనౌతానని అధికారులను దబాయించి కోట్లలో నిధులు దండుతున్నారు

*

ఎమ్మెల్యేలు మాత్రం ఫక్కున నవ్వుతున్నారు!

ఆలోచన ఏదైనా కావచ్చుండి - ఈ ప్రకటన తర్వాత శ్రీనివాసులురెడ్డి పెద్ద మొత్తంలో నిధుల సేకరణకు పూనుకున్నారు. ఢిల్లీలో మూటలివ్వనిదే ఏ పనులూ జరగవు కాబట్టి, తాను ముఖ్యమంత్రి కావాలంటే ఏడు కోట్ల రూపాయలు అవసరమౌతాయని, అందువల్ల 4 తేదిలోగా డబ్బు తెప్పించాలని ఆయన ఇంజనీర్లు, డి ఎం అండ్ హెచ్ ఓ లు, డాక్టర్లకు ఫోన్లుచేసి చెప్తున్నారట. సి ఇ లు 25 లక్షలు, ఎస్ ఇ లు 10 లక్షలు, ఇ ఇ లు 8 లక్షలు, డి ఎం అండ్ హెచ్ ఓ లు 2 లక్షలు, డాక్టర్లు లక్ష లెక్కన ఇవ్వాలని స్వయంగా ఫోన్లుచేసి అడుగుతున్నారట. "మీ భవిష్యత్ కోసం చెప్తున్నాను. రాబోయే ముఖ్యమంత్రిని నేనే, రాజీవ్ గాంధీతో స్వయంగా మాట్లాడాను, అయినా డబ్బు లేనిదే పనిజరగదు, మీ కోటా ప్రకారం తెచ్చి ఇవ్వాలి. భవిష్యత్‌లో మీ అవసరాలు నేను తీరుస్తాను" అని అధికారులకు హింట్ చెప్తున్నారట. ఇప్పటికే దాదాపు రెండు కోట్ల రూపాయలవరకు సేకరించారని వినికిడి. ఆయన ముఖ్యమంత్రి పోటీకంటే ఈ దందాయే రాజధానిలో కలవరం సృష్టిస్తున్నది. అమెరికాకు ఫోనుచేసి చెన్నారెడ్డికి కూడా ఈ విషయం తెల్పారు. ఆయన [illegible] పంపి, జాగ్రత్తగా వుండమని హెచ్చరించారట.

అసలు శ్రీనివాసులురెడ్డికి ముఖ్యమంత్రి కావాలన్న ఆలోచన గాని, ఆశ గాని లేవని; చెన్నారెడ్డి తనను ఇంటికిపంపేలోగా గల్లా దక్కపెట్టుకోవడానికే ఈ ఎత్తు ఎత్తారని కొందరు చెప్తున్నారు.

దివాకరరెడ్డి వంటివారికి ఈ పరిణామాలు సంకటంగా పరిణమించాయి. బంధుత్వరీత్యా ఆయన శ్రీనివాసులురెడ్డితో తెగతెంపులు చేసుకోలేరు; కలిసి పనిచేసి చెన్నారెడ్డికి విరోధి కాలేరు. రెండింటి మధ్య నలిగిపోతున్న ఆక్రోశంలో నేదురుమల్లి జనార్దనరెడ్డే కుముద్‌బెన్ జోషి చేత ఫోను చేయించి, తన మామను రెచ్చగొట్టారని చెప్తున్నారట. ఆయన దృష్టికి తనమామ నోట్లో వేలుపెడితే కొరకలేని అమాయకుడుగా కన్పిస్తున్నాడేమో మరి!

ఈ విషయంలో కుముద్‌బెన్‌జోషి పేరు అక్కడక్కడా విన్పిస్తున్నప్పటికీ, తనను వ్యతిరేకిగా చిత్రించిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయడానికి ఆమె సిద్ధపడుతుందని ఎవరూ భావించడంలేదు. ఢిల్లీ రాజీంలో శ్రీనివాసులురెడ్డిని సమర్థించే నాయకుడు మరొకడు కన్పించడంలేదు.

ఇదిట్లా వుంటే, అసలీ సమయంలో ముఖ్యమంత్రి మార్పు అనేది వుండదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. సంగీత వెంకటరెడ్డి వంటి మంత్రులు ఢిల్లీలో మకాం పెట్టినా, అసమ్మతి తోడు జాస్తిగానేవున్నా చెన్నారెడ్డిని తొలగించే ఆలోచన రాజీవ్‌గాంధీకి లేనేలేదని ఢిల్లీ

—తరువాయి 12 వ పేజీలో

శ్రీ కృష్ణ కోచింగ్ సెంటర్
RTC బస్టాండు ప్రక్కన, నెల్లూరు-3
Phones : 6035, 3959

- Junior Intermediate
- Senior intermediate
- MPC, Bi PC English & Telugu Medium

&

EAMCET 1991

ఎంతో అనుభవం గడించిన లెక్చరర్లచే అత్యుత్తమ శిక్షణ
క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన
మీ పిల్లల భవిష్యత్ అభివృద్ధికి మా వద్ద చేర్పించండి
మీ పిల్లల పూర్తి బాధ్యతను మాకు వదిలిపెట్టండి
మీరు నిశ్చింతగా వుండండి.

క్లాసులు ప్రారంభం 2-7-1990

అన్ని వివరములకు వెంటనే సంప్రదించండి.

R రత్నం
రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
రత్నం నగర్-పిడతాపోలూరు-నెల్లూరుజిల్లా.
ఫోన్ : 53 (నెల్లూరు ఎక్స్చేంజి)

ఈ క్రింది పోస్టులకు 5-7-90 తేదీ లోపల అభ్యర్థులు తమ సర్టిఫికేట్లు తీసుకొనివచ్చి ప్రిన్సిపాలు గారిని కలువవలెను.

రెసిడెన్షియల్ వార్డెన్లు :
విద్యార్హతలు : బి ఎస్ సి బి ఇ డి లేదా బి ఎస్ సి
నెలజీతం - రు. 750/- భోజనం వసతి ఉచితం
అసిస్టెంట్ లెక్చరర్లు :
విద్యార్హతలు - ఎం ఎస్ సి
నెలజీతం : రు. 1000/- భోజనం వసతి ఉచితం

కె. వి రత్నం
డైరెక్టరు

పసాకి తీరం

విదేశయాత్రలు

డాక్టరు కొడాల గోపాలరెడ్డిగారు, తమ స్నేహసమితి తరపున కృష్ణమోహనరావుగారు అమెరికా పర్యటనకు పోయారు. మద్రాసు రాజాలక్ష్మి ఆడిటోరియంలో ఆ డాక్టరు అనుమతించగా ఏర్పాటుచేయబడిన పర్యటన యిది. గోపాలరెడ్డిగారు బయలుదేరడానికి రెండు వారాలలో అమెరికాలోని వివిధనగరాలలో వున్న తెలుగువారి సభలలో పాల్గొనవలసి వుంది. ఆ పర్యటన మాత్రం అమెరికాలోని తెలుగువారి ఆహ్వానంమీద జరుగుతున్న పర్యటన, కేవలం ఆగస్టు 15 వ తేదీకి 84 యేండ్లు పూర్తి చేసుకుంటున్న తమ గోపాలరెడ్డిగారు ఇప్పుడు అమెరికా వంటి సుదూర దేశపర్యటనకు ప్రమాదకరం గాపు విశేషం. ఆయనలో చదివరి సంవత్సరాలలో మునుపెన్నడూ లేనంతటి ఉత్సాహం పరవళ్ళుత్రొక్కుచున్నది; ఇల్లాసంగా వెళ్లివస్తున్నది. ఆయన ఆనందాన్ని ఈ శాస్త్రాదాష్ట్రాలలో మిత్రమండలంగా పర్యటించవచ్చు. అప్పటిని ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని కల్గించివుండి కానీ ఎందుకంటే అమెరికా పర్యటన అంటే నాకు అంత ఉత్సాహంగా లేదు అనడానికి రాష్ట్రపతి తాత్కాలిక సభ్యులు రాధాకృష్ణన్ గారు ఎన్నికైనంతటి ఓటి రెండు చిన్నదేశాలు సందర్శించారు. ఆది రాష్ట్రపతికి గౌరవంగా విడిపోవడంవల్ప స్వతంత్ర పర్యటనకాదు. అప్పటి అమెరికా పర్యటన మాత్రం అమెరికాలోని తెలుగువారి ఆహ్వానంమీద జరుగుతున్న పర్యటన, కేవలం ఆగస్టు 15 వ తేదీకి 84 యేండ్లు పూర్తి చేసుకుంటున్న తమ గోపాలరెడ్డిగారు ఇప్పుడు అమెరికా వంటి సుదూర దేశపర్యటనకు ప్రమాదకరం గాపు విశేషం. ఆయనలో చదివరి సంవత్సరాలలో మునుపెన్నడూ లేనంతటి ఉత్సాహం పరవళ్ళుత్రొక్కుచున్నది; ఇల్లాసంగా వెళ్లివస్తున్నది. ఆయన ఆనందాన్ని ఈ శాస్త్రాదాష్ట్రాలలో మిత్రమండలంగా పర్యటించవచ్చు. అప్పటిని ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని కల్గించివుండి కానీ ఎందుకంటే అమెరికా పర్యటన అంటే నాకు అంత ఉత్సాహంగా లేదు అనడానికి రాష్ట్రపతి తాత్కాలిక సభ్యులు రాధాకృష్ణన్ గారు ఎన్నికైనంతటి ఓటి రెండు చిన్నదేశాలు సందర్శించారు. ఆది రాష్ట్రపతికి గౌరవంగా విడిపోవడంవల్ప స్వతంత్ర పర్యటనకాదు. అప్పటి అమెరికా పర్యటన మాత్రం అమెరికాలోని తెలుగువారి ఆహ్వానంమీద జరుగుతున్న పర్యటన, కేవలం ఆగస్టు 15 వ తేదీకి 84 యేండ్లు పూర్తి చేసుకుంటున్న తమ గోపాలరెడ్డిగారు ఇప్పుడు అమెరికా వంటి సుదూర దేశపర్యటనకు ప్రమాదకరం గాపు విశేషం. ఆయనలో చదివరి సంవత్సరాలలో మునుపెన్నడూ లేనంతటి ఉత్సాహం పరవళ్ళుత్రొక్కుచున్నది; ఇల్లాసంగా వెళ్లివస్తున్నది. ఆయన ఆనందాన్ని ఈ శాస్త్రాదాష్ట్రాలలో మిత్రమండలంగా పర్యటించవచ్చు. అప్పటిని ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని కల్గించివుండి కానీ ఎందుకంటే అమెరికా పర్యటన అంటే నాకు అంత ఉత్సాహంగా లేదు అనడానికి రాష్ట్రపతి తాత్కాలిక సభ్యులు రాధాకృష్ణన్ గారు ఎన్నికైనంతటి ఓటి రెండు చిన్నదేశాలు సందర్శించారు. ఆది రాష్ట్రపతికి గౌరవంగా విడిపోవడంవల్ప స్వతంత్ర పర్యటనకాదు. అప్పటి అమెరికా పర్యటన మాత్రం అమెరికాలోని తెలుగువారి ఆహ్వానంమీద జరుగుతున్న పర్యటన, కేవలం ఆగస్టు 15 వ తేదీకి 84 యేండ్లు పూర్తి చేసుకుంటున్న తమ గోపాలరెడ్డిగారు ఇప్పుడు అమెరికా వంటి సుదూర దేశపర్యటనకు ప్రమాదకరం గాపు విశేషం. ఆయనలో చదివరి సంవత్సరాలలో మునుపెన్నడూ లేనంతటి ఉత్సాహం పరవళ్ళుత్రొక్కుచున్నది; ఇల్లాసంగా వెళ్లివస్తున్నది. ఆయన ఆనందాన్ని ఈ శాస్త్రాదాష్ట్రాలలో మిత్రమండలంగా పర్యటించవచ్చు. అప్పటిని ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని కల్గించివుండి కానీ ఎందుకంటే అమెరికా పర్యటన అంటే నాకు అంత ఉత్సాహంగా

వ్యవసాయ మంత్రి శ్రీ వేమవరపు జనార్దనరెడ్డి పత్రికాముఖంగా జూలై 8 వ తేదీ ఉదయం బయలుదేరుతున్నారట. రాయలసీమ ప్రాంతాలలో పర్యటించి ఏమో! అక్కడ్నుంచి అమెరికాపోయి అక్కడ రచ్చచేస్తున్న తన కుమారుడ్ని చూసిరావచ్చు.

గోపాలరెడ్డిగారు విదేశాలకు పోవడం ఇది రెండవసారైనా మొదటిసారి అంటే 1969 ప్రాంతంలో అనుకోకుండా రాష్ట్రపతి అభ్యర్థిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఎన్నికైనంతటి ఓటి రెండు చిన్నదేశాలు సందర్శించారు. ఆది రాష్ట్రపతికి గౌరవంగా విడిపోవడంవల్ప స్వతంత్ర పర్యటనకాదు. అప్పటి అమెరికా పర్యటన మాత్రం అమెరికాలోని తెలుగువారి ఆహ్వానంమీద జరుగుతున్న పర్యటన, కేవలం ఆగస్టు 15 వ తేదీకి 84 యేండ్లు పూర్తి చేసుకుంటున్న తమ గోపాలరెడ్డిగారు ఇప్పుడు అమెరికా వంటి సుదూర దేశపర్యటనకు ప్రమాదకరం గాపు విశేషం. ఆయనలో చదివరి సంవత్సరాలలో మునుపెన్నడూ లేనంతటి ఉత్సాహం పరవళ్ళుత్రొక్కుచున్నది; ఇల్లాసంగా వెళ్లివస్తున్నది. ఆయన ఆనందాన్ని ఈ శాస్త్రాదాష్ట్రాలలో మిత్రమండలంగా పర్యటించవచ్చు. అప్పటిని ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని కల్గించివుండి కానీ ఎందుకంటే అమెరికా పర్యటన అంటే నాకు అంత ఉత్సాహంగా లేదు అనడానికి రాష్ట్రపతి తాత్కాలిక సభ్యులు రాధాకృష్ణన్ గారు ఎన్నికైనంతటి ఓటి రెండు చిన్నదేశాలు సందర్శించారు. ఆది రాష్ట్రపతికి గౌరవంగా విడిపోవడంవల్ప స్వతంత్ర పర్యటనకాదు. అప్పటి అమెరికా పర్యటన మాత్రం అమెరికాలోని తెలుగువారి ఆహ్వానంమీద జరుగుతున్న పర్యటన, కేవలం ఆగస్టు 15 వ తేదీకి 84 యేండ్లు పూర్తి చేసుకుంటున్న తమ గోపాలరెడ్డిగారు ఇప్పుడు అమెరికా వంటి సుదూర దేశపర్యటనకు ప్రమాదకరం గాపు విశేషం. ఆయనలో చదివరి సంవత్సరాలలో మునుపెన్నడూ లేనంతటి ఉత్సాహం పరవళ్ళుత్రొక్కుచున్నది; ఇల్లాసంగా వెళ్లివస్తున్నది. ఆయన ఆనందాన్ని ఈ శాస్త్రాదాష్ట్రాలలో మిత్రమండలంగా పర్యటించవచ్చు. అప్పటిని ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని కల్గించివుండి కానీ ఎందుకంటే అమెరికా పర్యటన అంటే నాకు అంత ఉత్సాహంగా


శ్రీ జనార్దనరెడ్డి, వేలాది నిరుపేద కాంగ్రెసులకు నవ సంస్థల్ద్వారా విద్యాబుద్ధులు గరపడంద్వారా రవిశీలాన్ని పంచుటగాను మన్ను కీర్తిశేషులు నేదురుమల్లి కాంగ్రెస్ట్ రెడ్డిగారితో కలసి 1971 చివరలో తొమ్మిది వారాలపాటు యూస్, అమెరికా ఫైగైరా పదిదేశాలు చుట్టి వచ్చారు ఆ పర్యటన రాజకీయంగా ఆయనకు అన్న స్థానిని కల్గించింది; 1972 లో రాజ్యసభ సభ్యుడుగా తిరిగి ఎన్నికవడానికి పాంధారు శ్రీ జనార్దన రెడ్డి పరులు, ఆరికారు, రాజకీయ వాయల్యాలు చదివిన ఎర్రారి జనార్దన రెడ్డితో విదేశాలు పర్యటన పూసే ఇనిండ లేదు. గోపాలరెడ్డిగారికి వలెనే, జనార్దన రెడ్డిగారికిహుడా, విదేశాలమీద మోజాలేదు. ఇప్పుడు ఆయనచేతిలో చిన్నచదనుకున్న, ఆ ప్రదానమైనదనుకున్న వ్యవసాయశాఖ వివిధంగా రాజీంపుకు వచ్చింతో ఆ విధంగానే ఆకాశ ప్రతినిధిగా ఇంగ్లండులోని రాయల్ ఆగ్రికల్చరల్ సొసైటీ సమావేశంలో ఆయన పాల్గొనవచ్చుద్వారా విదేశ ప్రాప్తిహింపచేయబున్నది. రాయి,ఉలి ఓరవే అయినా, చిల్ల రేకైవైనప్పుడు బొమ్మలు ప్రాణంపోసుకున్నట్లు కాలం యేదైనా వ్యక్తివిలక్షణ వలువ వస్తుంటుంది!

విదేశ పర్యటనలకు ఇప్పుడు వలవే లేదు గూడూడకో పోయి వచ్చినట్లు అమెరికా, ఇంగ్లండు, రష్యా, ఇపాన వంటి దేశాలకు రాకుండాగా పోయివస్తున్నాడు రచయితలు, వైద్యులకు, వ్యాపారులకు, రిపోర్టరులకు, విసాలకు దూరకాలాలు. వ్యయప్రయాసలు లెక్కచేయకుండా దేశదేశాలకు పరుగులు తీస్తున్నారు. వన తీర్లకు సంబంధించి విద్యార్థులు మొదలు శాస్త్రజ్ఞులవరకు వివిధ రంగాలలో ఒక్క అమెరికాలోనే కాదుగని వారికుటుంబీకులుగాని ఎన్ని వందలమంది వున్నారో వారికోసం వారి బంధువులు, ఏటా యాత్రలమంది పోయివస్తున్నారో చెప్పలేము. వాకతెల్ల గూడూరువాసి శ్రీ పెదమారెడ్డి బయరామిరెడ్డి మూడు దశాబ్దాలక్రితం అమెరికాకపోయి అమెరికా లోనేస్థిరపడినాడు. ఈక్రమంలోనే పబ్లిక్ రిలేషన్స్ నెల్లూరు కాపురిపీయుడు శ్రీ వి.కివరమరెడ్డి వున్నతవిద్యకై అమెరికాకు పోయి బహుశా ముప్పైయేండ్లనాడే అమెరికా వాసి అయిపోయినాడు. తోటపల్లి గూడూరు మండలం కొత్తపాలెం వాస్తవ్యుడు శ్రీ యం. రవీంద్రరెడ్డి బహుకాలం క్రితమే ఇంగ్లండువాసి అయిపోయినాడు. వ్యాపార నిమిత్తం జపానువెళ్ళిపోయిన, శ్రీ వి ఆర్. రెడ్డి అక్కడే స్థిరపడిపోయినాడు. రంగంలో విదేశీయులయిపోయిన నెల్లూరీయుల ఆసంఖ్యాకులు.

నెల్లూరీయులు విదేశాలకుపోవడంలో ఆవసరం మొదటగర్గించింది మైకా వ్యాపారం. మైకా వ్యాపార నిమిత్తం ప్రథమంగా విదేశాలకు పోయిన వ్యక్తి శ్రీ వెన్నాదారు వీరరాఘవరెడ్డి తండ్రి స్వర్గీయ వెన్న దారు చెంగారెడ్డిగారు అంటాడు. అయన ఏ సంవత్సరంలో ఏఏ దేశాలకు వెళ్ళి వర్యాలో తెలియదు. కాని కీర్తిశేషులు ఇస్కా రామయ్యనాయుడు 68 యేళ్ళ క్రింమే (1927 లో) విదేశాలకు వెళ్ళి వర్యాడు. వెన్నలాదారు వీరరాఘవరెడ్డిగారు యాభయ్యేళ్ళనాడే (1939) విదేశ పర్యటన జరిపారు; అప్పటినుండి తరచు పోయి వస్తూనే వున్నారనుకోండి! స్వర్గీయ వెన్న దారు కోటారెడ్డిగారుకూడా రాలాపట్ల పోయివర్యాడు. దొడ్ల సుబ్బరామిరెడ్డిగారు అనేక సంవత్సరాల క్రితమే విదేశ సందర్శనం చేశాడు. వాకాటి నారాయణరెడ్డి గాడుసైరం సీమ దెళ్ళివచ్చినవారిలో వున్నాడు. సన్నపరెడ్డి కృష్ణారెడ్డిగారు ఏనాడో రహస్యంగా పోయి వర్యాడు. ఇంగ్లీవు వచ్చినవాడు సరేసనకోండి, రానివాడు విదేశాల్లో యే భాషతో మాట్లాడేవారో వ్యాపార లావాదేవీల్లో యే విధంగా విజయంచేస్తారో మరి! అర్ధ శతాబ్దంనుండి నేటివరకు విదేశాలకు వెళ్ళి వస్తున్న గూడూరీయుల పేర్లు చెప్పాలంటే సంఖ్య చాలా పెద్దదే అవుతుంది. విదేశాలకు పోయివచ్చినవారి సంఖ్యలో రాష్ట్రంలోనే గూడూరు మొదటి పట్టణమని చెప్పవచ్చునేమో! ఇప్పుడపుడే విదేశాలకు పోయిరావటం మంచిన్నీ ప్రాయమైపోయింది!

రాజకీయనాయకుల్లో విదేశాలకు పోయి వస్తున్నవారు మనజిల్లాలో అంత ఎక్కువగా కనపడరు. మన జిల్లాలో మంత్రులయినవారిలో స్వర్గీయ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు యుగోస్లోవియా, జపాన్ వగైరా

—కాంచ 8వ పేజీలో



నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటు ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతికవిధానంతో తయారుచేయబడింది

వరివిత్తనం

2062-వజ్రధర
28600-మోంగోలుకు
9872-98 మోంగోలుకు
ఐ. ఆర్. 20 వరివిత్తనాలు
రెడీగా వున్నవి.

పి. దశరథరామిరెడ్డి
కనువర్తిపాడు-524 004

జమీన్ రైతు

వెనుకటి గుణం...

కనకపు సింహాసనంపై కూర్చున్నంతమాత్రాన వెనుకటి గుణం మారదని మన పెద్దలెప్పుడో కనిపెట్టారు. ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెస్‌వాదుల పోకడలను ఊహించే ఆనాడు వారీ లోకోక్తి కనిపెట్టి వుంటారేమో.

ఏడేళ్ళపాటు అధికారపీఠానికి దూరంగా వుండిన కాంగ్రెస్ వాదులు, ప్రజల క్షమాగుణం ధర్మమా అని తిరిగి సింహాసనమధిష్ఠించగానే - వెనుకటి పాడుబుద్ధులన్నీ బయటపెట్టుకుంటున్నారు. ఏడేళ్ళనాడు, ఏడు జన్మలెత్తినా తమ వైఖరి మారనేమారదని చాటి చెప్తున్నారు; చేసిన తప్పులు క్షమించిన ప్రజలను చెప్పుతో కొట్టినంత పని చేస్తున్నారు.

నిండా ఆరునెలలు కాలేదు ఎన్నికలు జరిగి, అధికారం స్వీకరించి; రాష్ట్రంలో అప్పుడే నాయకులు కుమ్ములాటలు మొదలుపెట్టేశారు; అసమ్మతి కుంపటి వెలిగించారు; చెన్నారెడ్డిగారి కాళ్ళురెండూ పట్టి క్రిందకులాగి, ఆ కుర్చీలో తాము కూర్చోవాలని కలలు కంటున్నారు; అమెరికా ఆస్పత్రిలో మంచంపై వున్న ఆయన్ను అక్కడనుంచి అటే ఇంటికి సాగనంపాలని కుట్రలు పన్నుతున్నారు.

'అధికారంకోసం కాంగ్రెస్ నాయకులు పడుతున్న ఈ పాట్లు చూస్తుంటే, రోత కల్గుతున్నది; ఛీకొట్టాలనిపిస్తున్నది. ఏడేళ్ళనాడు కాంగ్రెస్ ప్రజల ఛీత్కారానికి గురికావడానికి కారణం ప్రధానంగా ఈ అసమ్మతి లుకలుకలే. ఆరునెలలకొక ముఖ్యమంత్రిని మార్చి, మంత్రివర్గ విస్తరణనొక ప్రహసనంచేసి, పరిపాలనకు అవినీతి కంపు పట్టించి, ప్రజలలో ఏహ్యభావం జనింపజేసి, ఎన్నికలలో డిపాజిట్ కూడా తెచ్చుకోలేనంత హీనస్థితిలో ఇరుక్కు పోయారు. ఆనాటి తప్పులకు ప్రజలు కాంగ్రెస్‌వాదులను ఒకసారికాదు-వరుసగా నాలుగు ఎన్నికలలో దండించారు.

అంత కఠినశిక్షకు గురైనా వీరిలో అణుమాత్రం మార్పు రాకపోవడం విచిత్రంగా వుంది; విచారం కల్గిస్తున్నది. చెన్నారెడ్డిపై మొదటిరోజునుంచీ అసంతృప్తివుంది అధికారంలో లేనంతకాలం తెలుగుదేశం పార్టీ చేత వీపులు పగులకొట్టించుకొని పార్టీ పునరుజ్జీవనానికి కృషిచేసిన వారిని వదలిపెట్టి, ఆఖరుదశలో పార్టీలో చేరిన వారిని అందలమెక్కించారన్న అసంతృప్తి కాంగ్రెస్ కార్యకర్తలలో సైతం ప్రబలంగా వుంది. అంతమాత్రాన ఆరునెల్లో ఆయన కాళ్ళక్రింద గోతులు త్రవ్వడం సమంజసమా? అందులోనూ అనారోగ్యం పాలై అమెరికా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని, దేశానికి తిరిగి రాకముందే పీకిపారేయాలని కుట్రలు పన్నడం మానవత్వమనిపించుకుంటుందా?

పార్టీకిగాని, ప్రభుత్వానికిగాని ఒక ముఖ్యమంత్రి ఆరునెలల్లో ఏమిచేయగలడు? ఎవరి తప్పిదంవల్ల చెన్నారెడ్డి పదవి స్వీకరించినా ఆయన్ను మరికొంతకాలం అధ్నే కొనసాగించడం ధర్మం. కనీసం ఆరోగ్యవంతుడై ఇంటికి తిరిగి వచ్చేవరకైనా ఆగడం మానవత్వం. అధికారదాహంతో అంతమాత్రంకూడా ఆగలేని కాంగ్రెస్ వాదులను ప్రజలు ఎట్లా చూడాలి? ఏమని భావించాలి? తాము పొరపాటుచేశామని, చెప్పుకొరికే వారిచేత చెరకు తినిపించాలని చూశామని ప్రజలు బాధపడవలసిన, పశ్చాత్తాప పడవలసిన పరిస్థితి కల్పిస్తున్నారు-కాంగ్రెస్ నాయకులు.

రాష్ట్రనాయకుల ఈ రోతపై ఖరిసి అధిష్ఠానవర్గం సహించడం శోచనీయం. ముఖ్యమంత్రుల మార్పుతో ఒకపెద్ద రాష్ట్రాన్ని కోల్పోయిన చేదు అనుభవం వారికికూడా గుణపాఠం నేర్పినట్లులేదు. అదే జరిగివుంటే-అసమ్మతి పేరుతో కట్టలుకట్టలుగా ఢిల్లీకి తరలివస్తున్న రాష్ట్రనాయకులను పొలిమేరల నుండే తరిమివేసి వుండేవారు; బుద్ధి చెప్పి వెనక్కు పంపివుండేవారుతప్ప సాదరంగా ఆహ్వానించి. చెప్పే చెప్పుడుమాటలకు చెవి అప్పగించి వుండేవారుకారు.

ఏది ఏమైనా, రాష్ట్ర కాంగ్రెస్‌వాదుల ప్రవర్తన జుగుప్సాకరంగా వుంది. పదవులకోసం దుక్కలంటా కొట్లాడుకునే స్థితికి దిగజారిన వీరిని క్షమించడం, నాయకులుగా గుర్తించి గౌరవించడం పాపంచేసినట్లవుతుంది! రాజీవ్‌గాంధీ ఈ విషయం గ్రహించి ఇప్పటికైనా తన పొరపాటును సరిదిద్దుకోవాలి. తన శిష్యగణాన్ని మందలించి, అసమ్మతి కార్యకలాపాలకు బహిరంగపరచుల పోటీ ప్రకటనలకు స్వస్తి చెప్పించాలి

జమీన్ రైతు

28-6-1940
16 పేజీలు అణా

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

మునిసిపల్ ఎలక్షన్

బహుశా ఈ వత్సరం ఈ ఎన్నికలు వస్తవో రావో; కాని అప్పుడే హంగామా జరుగుతున్నట్లు ధ్వనులు మాత్రం వినిపిస్తున్నవి కాని కాంగ్రెసు యీ సంవత్సరం మునిసిపల్ ఎన్నికల్లో దిగాలెనా? అక్కరలేదా? అనేది ముందుగా తేల్చవలసి వుంటది. వస్తే దిగితే చేతులు ముడుచుకొని కూర్చోమంటా; కాంగ్రెసు పేరుతో ఏమిజేసి ఏడ్చినాము కాబట్టి తిరుగా ప్రజలవద్దకుపోయి ఓటివ్వమని అడుగుదాము?

జిల్లాబోర్డు-మున్సిపాలిటీలకు ఏమన్నా ప్రోగ్రామిచ్చి చేయిస్తేగదా? పిసిసి వారు.

ప్రకాశంపంతులూ! తన హయాంలోనన్నా యీ విషయం తేల్చుకుంటే జనాభ్యమొహమెత్తుకొని ఓటర్లముందుకు మేం పోలేమయ్యా!

పి. సి. రెడ్డికి లేదిమాత్రం-అన్న దేవులపల్లి నిలస్తారని, పోటీ చేస్తారనీ తెలుస్తోంది అబ్బే! మురళీకంపు అంటుందేమో మునిసిపల్ కక్ష్య.

12 సేర్ల కుంచం

12సేర్ల కుంచంతో రైతుల ధాన్యం కొలుస్తున్నారని ఎవరో ఒక వ్యాపారస్తుడు కలెక్టరు నోటీసుకు తెచ్చాడట. పిచ్చి ముండతో కావచ్చేది కూలీలకు తీరగాండ్లకుగాని వ్యాపారస్తులకుగాదు.

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఇంకా 14 సేర్ల కుంచానికిబదులు 14½ 16 సేర్ల కుంచంతో వర్తకులు రైతుల్ని దగాచేస్తున్నారని కలెక్టరు వారి నోటీసుకుతెస్తే మెరుగు.

మా శర్మ పెళ్ళి

మన టి వి యస్ శర్మగారికి యీ నెల్ల 9 పెండ్లిజరిగింది బెజవాడలో. ఈ పెండ్లికి సుప్రసిద్ధ ఫిలిం దర్శకుడు వై వి రావు మున్నగు పెద్దలొచ్చారు.

మన యీ శర్మ ఎవరో అసలు తెలుసా? 1914 యుద్ధంలో బోలాబోలి తింటున్న హిట్లరు మహాశయునిమాదిరి శ్రీరాం ఫిలింకంపెనీకము చిర నెల్లూరు బజార్లో ఆటూఇటూ బోలి తిటూన్న ఒక అగ్నవాసుడు

ఇప్పటికో పిల్లకవలె గాకపోయినా పేరు పత్రికల్లో అందరి కన్నెర ఎవరిస్తు శిలా వెన్నెత్యాదు ఫిలింరంగంలో అట్టి శర్మ అనారు పెండ్లి చేసుకున్నాడంటే ఇతరేతర ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధి గలుగునట్లు దీవించడం మా విధిగదా! సినిమాప్రశ్నల్లో పోటీచేసిగెలవండి!!

బహుమతి 000000 రూ

ఆషాఢభూతి కాంపిటేషన్ నెం1రు కూపను

ప్రశ్నలు:

1. పత్రికల్లో ప్రకటనలుజేసి డబ్బు వసూలుండా ఎగవెట్టిన ఫిలిం కంపెనీ లేవి? వాటిలో ప్రథమ స్థానం ఎవ్వరిది?
2. ప్రకటన డబ్బును అసలుదార్ల వద్ద తీసుకొని మధ్యలో కైంకర్యంజేసిన పబ్లిసిటీ ఆఫీసర్లెవరు?
3. ఏమీచేతగాకుండా తగుదునంటూ వచ్చి ఫిలిములు డైరెక్టుజేసి తంగవర్ణ తెలుగు దర్శకులెవ్వరు?
4. ఆర్టిస్టులకు సరిగా తిండిపెట్టక, జీతమివ్వక ఏడ్పించిన ఫిలింకంపెనీ లేవి?

దరఖాస్తులకు ఆఖరుతేది 32-6-4 (బట్టలు జనవాటికో ప్రకటి చలవను

అడ్రసు. ఆషాఢభూతి కాంపిటీషన్, స్మశాన బిల్డింగ్స్, కలియుగం S. India.

దేవీలాల్ జిందాబాద్!

భారతదేశంలో ఎట్టకేలకు రైతు సమస్యలపై మనసుపెట్టి పనిచేసే నాయకుడొకరు కన్పించాడు. కంటితుడుపు ప్రసంగాలు కాకుండా, రైతులకు నిజంగా ఏదో ఉపకారం చేయాలన్న తలంపు కల్గిన ప్రభుత్వాధినేత దొరికాడు.

దేవీలాల్ రాజకీయాలు ఎటువంటివైనా కానివ్వండి; వి. పి సింగ్ ప్రభుత్వాన్ని ఆయన తన స్వార్థపరత్వంతో ఎన్నిబెదురుల సీట్లయినా త్రాగించనివ్వండి; బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం, కుమారులపై అపరిమితమైన ప్రేమవంటి దుర్లక్షణాలు కల్గిన రాజకీయవాది అయితే కానివ్వండి; ఇంగ్లీషు మాట్లాడలేని దేశకాలవాడిగా "కల్లబొరల" ఎగతాళికి గురైన నాయకుడైతే కానివ్వండి; ఆయన గతచరిత్ర ఎటువంటిదైనా కానివ్వండి. రైతు సమస్యల పట్ల, రైతు సంక్షేమంపట్ల దేవీలాల్ చూపుతున్నంతమాత్రం శ్రద్ధ ఈ నలభై ఏళ్ళలో ఏ నాయకుడూ చూపించడమన్నది వాస్తవం. దేశ ఉప ప్రధాని సీట్లో కూర్చుని, నేను 'రైతుబిడ్డ'నని సగర్వంగా ప్రకటించడమే గాక, నగరాలనుంచి వచ్చిన అధికారుల అభ్యంతరాలను ఒక్క హుంకరింపుతో ప్రక్కకు నెట్టి, రైతు సంక్షేమ పథకాలు ప్రకటించిన నాయకుడూ ఇదివరకెన్నడూ లేడనడం నిజం.

పదివేలరూపాయలలోపు రుణాల రద్దును ధైర్యంగా ప్రకటించింది దేవీలాల్. రిజర్వుబ్యాంకు, ఫైనాన్సు మంత్రిత్వశాఖలు ఎన్ని అటంకాలు పెట్టినా వి పి సింగ్ మెడలు వంచి దాన్ని అమలులోకి తెస్తున్నదీ దేవీలాలే! ధాన్యం మద్దతు ధరను ఏ ప్రభుత్వమూ సాహసించనంత పెద్ద మొత్తంలో పెంచింది దేవీలాల్; రైతులకు అన్యాయం జరిగితే పట్టణాలకు పాలు, బియ్యం పంపడం నిలిపివేయమని నిర్భయంగా గ్రామీణులకు సలహా ఇచ్చింది దేవీలాలే!

ఢిల్లీ జగంపు అధికార పీఠాధిపతులకు రైతు అనే వాడు ఒకడున్నాడని, వాడి సమస్యలు తీర్చడం ప్రభుత్వం కర్తవ్యమని గుర్తుచేసి, ఎలుగెత్తిచెప్పిన దేవీలాల్‌కు ప్రతి భారతీయ రైతు జిందాబాద్ కొట్టాలి. ధాన్యం మద్దతు ధరను పెంచడం అపూర్వమని ఇంతకాలం ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వాలను, నాయకులను రైతులు నిలదీసి సంజాయిషీ కోరాలి ఇప్పుడు

జనవాణి

సాధ్యమైంది అప్పుడెట్లా సాధ్యంకాకుండా పోయిందో వారిచేత సమాధానంచెప్పించాలి.

నెల్లూరు —డి ఆర్. రెడ్డి.

ఇరుకైపోయిన సూళ్లూరుపేట స్మశానం

సూళ్ళూరుపేట స్మశానం మరీ ఇరుకైపోయింది. ఒకప్పుడది చాలా విశాలంగా వుండేది. కానీ బైపాస్‌రోడ్డు కాలంగి పొడ్ల కట్టడం నిర్మాణంతో నాలుగింట మూడు వంతుల స్థలం పోయింది. ఇంకొక ప్రక్క పంచాయతీ సిబ్బంది, ట్రాక్టర్లకొద్దీ చెత్త, చెదారంతెచ్చి ఇందులోపోస్తున్నారు. కుళ్ళినచెత్త కుప్పలవల్ల స్మశానంలోకి అడుగుపెడితే ముక్కులు పగిలిపోతున్నాయి. శవాన్ని తీసుకపోయేవారు ముక్కులు గట్టిగా మూసుకొని, ఊపిరి బిగపట్టి, మృత్యువుమీద నిలబడినట్లు, హడావుడిగా శవదహన సంస్కారం పూర్తిచేసి పరుగులు పెట్టవలసి వస్తున్నది.

పంచాయతీ అధికారులు తక్షణం స్మశానంలో చెత్త చెదారం తొలగించి, పౌరుల సమస్య తీర్చాలని మనవి.

సూళ్ళూరుపేట—కె. సుబ్రహ్మణ్యం

★

చైతన్య రెసిడెన్షియల్ స్కూలు అండ్ కోచింగ్

వి. ఆర్. కాలేజి ఎదురుగా
సంతపేట. నెల్లూరు-1.

How to speak and write good English?
(General Englfsh Classes for all competitive Exams)

10వ తరగతి ప్రైవేటుగా వ్రాయగోరు విద్యార్థులకు(14 సంవత్సరములుపూర్తిఅయిన ప్రతివారూ అర్హులే.) అతితక్కువ ఫీజుతో (రూ. 5000/-) అన్నివసతులతో సంవత్సరమంతా ఉత్తమ శిక్షణ క్లాసుగ్యారంటీ కోరుకొండ, నవోదయ, ఎ పి రెసిడెన్షియల్ స్కూల్సు ప్రవేశ పరీక్షలకు లాంగ్ టర్మ్ బ్యాచ్ 2-7-90 నుండి ప్రారంభం

10 th, ఇంటర్మీడియట్ అన్ని గ్రూపులలో కాలేజి లెక్చరర్లచే ఉత్తమ శిక్షణ.

నెల్లూరుజిల్లాలో గత మూడు సంవత్సరములుగా అత్యధిక శాతం నవోదయ సీట్లు సాధిస్తున్న ఏకైక సంస్థ.

Principal
M. ARUNA KUMARI
B.Sc., M A., M.Ed

ధర్నాలభయం పెట్టకుంటేబాలాజీనగర్‌కు బస్సులురావా?

బాలాజీనగర్, ఎ పి నగర్‌లకు టౌను బస్‌లు నడపకుంటే ధర్నాలు చేస్తారు. అంకోలన జనపురాలని యువజనవర్గ యూత్ సంఘం హెచ్చరిస్తున్నది. బాలాజీనగర్‌కు పేదకు కలోనీలున్నాయి. అయితే ఒక్కటంటే ఒక్క బస్సు కూడా బాలాజీనగర్ పాలిటెక్నిక్‌లోకి సైతం అడుగు పెట్టదు. నాలుగేళ్ళనుంచి నలుగుతున్న సమస్యఇది. గత సంవత్సరమొకసారి ఈ సమస్యను జిల్లా విద్యాధికారుల మందరి దృష్టికి తీసుకువస్తే, బస్‌లు నడిపిస్తామని జిల్లా ఆర్టీ ఆదేశించారు. అయినా యేమనా మరు పట్టించుకోలేదు. టీ వి పై మళ్ళీ మ ఉదిరి చేస్తామన్నారు ఒక న్యాయవాదిని కమీషనర్‌గా నియమించారు. నగరంబస్సులు రాకుంటేదని, వచ్చేవికూడా వారి కష్టాను పోరం వస్తున్నాయని అయన వివేక కర్చారు. ఆ తర్వాత, అప్పటి పరకు నడుపుతిన బస్‌లు కూడా నిలిచిపోయాయి. ఇప్పుడైనా ఆర్ టీ సి బస్‌మాత్రం రోజుకు రెండుసార్లు ఏదో రేసిపోతున్నదట.

80 వేలకు పై బడిన జనాభావున్న ప్రాంతం బాలాజీనగర్, సైగా, మూడికి మూడుశాతం నివాస ప్రాంతం. అందువల్ల అంతవనమూ అక్కడినుంచి టౌన్‌లోకి రావంపించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, మరీ ముఖ్యంగా విద్యార్థినులు బస్‌లులేక పడేబాధలు అన్నిన్నికావు. కాలేజీలు, స్కూళ్ళు తిరిగి ప్రారంభమయ్యాయి కనుక బస్‌లు తమ నగర్‌లకు రాకుండే ఒప్పుకునేది లేదంటున్నారు యువజన సంఘ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. జె. ఎం. ప్రసాద్. ఈ విదరింపుకైనా బస్‌లు తియ్యవచ్చునేమో చూద్దాం!

ప్రెస్‌వర్కర్స్ సంఘం

నెల్లూరుజిల్లా ప్రెస్‌వర్కర్స్ సంఘానికి కొత్త కార్యవర్గం ఎంపికైంది. గౌరవాధ్యక్షుడుగా సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీఎ వి. కృష్ణయ్య, గౌరవ కార్యదర్శిగా శ్రీ జి. సుబ్బయ్య, అధ్యక్షుడుగా శ్రీ ఎ. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడుగా శ్రీ పి. వెంకటస్వామి, కార్యదర్శిగా శ్రీ డి. సూర్యనారాయణ, సహాయ కార్యదర్శిగా శ్రీ కె ఏడ్ల కాలి, కోశాధికారిగా శ్రీ ఎం. రవి ఎన్నికైనారు.

ప్రెస్ వర్కర్లకు కనీసవేతనం వెయ్యి రూపాయలు, దివాలీకి 4" రూపాయలు ఇవ్వాలని సంఘం సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ జె. కె. రెడ్డి, శ్రీ ఎం. కృష్ణప్రసాద్ శ్రీ మారతిప్రసాద్, శ్రీ బి ముక్కుందరాజు తదితరులు మాట్లాడారు.

సింహపురి

లెక్చరర్ మృతి

నెల్లూరు వేద సంస్కృత కళాశాల తెలుగు లెక్చరర్ శ్రీ ఆలిపిరి వెంకటాచయ్య (44) 22 తేది అకాలంగామరణించారు. అయన స్వస్థలం గుంటూరు జిల్లా కాని, ఈ కాలేజీలోచదివి, ఇక్కడే లెక్చరర్‌గా నియమితులై పనిచేస్తుండినారు. పేదవిద్యార్థులను చేరదీసి, వారికి భోజన వసతి కల్పించి, పిజాలకిక్షీ ర దివించే ఉదారస్వభావుడాయన

పినాకిని వీడ్కోలు

నెల్లూరు పినాకిని గ్రామీణబ్యాంకు చీఫ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎస్ నాగేంద్రనాథ్, సిండికేట్ బ్యాంక్ లాదివ ప్రతికాలకు బదలీ అయిన సందర్భంగా 24 తేది అంబేద్కర్ భవనలో ఘనమైన వీడ్కోలుసభ జరిగింది. బ్యాంకు ఛైర్మన్ శ్రీ ఎం. ఎస్ పాయ్ అధ్యక్షించారు; జనరల్ మేనేజర్ శ్రీ కె హరినారాయణ, ఇందుకూరుపేట బ్రాంచిమేనేజర్ శ్రీ వి సుబ్రహ్మణ్యం, శ్రీ సి. నరసారెడ్డి, శ్రీ పి. వి. రామచంద్రారెడ్డి తదితరులు మాట్లాడారు.

బదలీకే ఇంతమందిచేత సత్కారం చేయించుకోగల్గాడ దే, ఈ నాగేంద్ర నాథెవరో మదికుడుగానే వున్నట్లున్నాడు.

ప్రభుత్వ డ్రైవర్ల సమస్యలు

నెల్లూరు జిల్లాలోని ప్రభుత్వ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేయగలనని కలెక్టర్ శ్రీ కె రాజా హామీయిచ్చారు సంఘ భవనం స్వాధీనం, ఆదివారాలు పనిచేస్తే 20 రూపాయల బత్తా, ఇళ్ళ స్థలాల వంటివి ఇంకా దులో వున్నాయి

—తరువ 8 వ పేజీలో

సణుగుడు

● సీతారామరాజును తలపింపజేస్తున్న కొండపల్లి సీతారామయ్య పోరాటాలు!

నక్సలైట్ నాయకుడు కొండపల్లి సీతారామయ్యను, మన్యం వీరుడు అల్లూరు సీతారామరాజుకు దగ్గర పోలికలున్నాయేమో నన్పిస్తుంది నక్సలైట్లంటే నాకు పడదు; వారి హింసావాదం లేకుకుంటేనే ఒళ్ళు కంపరమెత్తుతుంది; వారి విప్లవ నినాదాలు వింటే నేలవిడిచి సాము చేస్తున్నారన్న జాలి కల్గుతుంది; వారి సిద్ధాంతం, ఇప్పుడు కాదు, మరొక శతాబ్ది తర్వాత కూడా భారతదేశంలో ఏ మూడుమూల ప్రాంతంలోనూ అమలుకురాలేదు ప్రజాదరణ పొందలేదని నా ప్రగాఢ విశ్వాసం. చెప్పుడేమైనాడు విప్లవం సాధించిన రష్యా కమ్యూనిస్టులు సాధించలేని సమసమాజాన్ని, అంతరాలులేని జాతీయ భావాన్ని, విశ్వమానవ దృక్పథాన్ని అడవుల్లోచేరి, అర్థంపర్థంలేని ఆదర్శాలు, ఆశయాల పేరిట తమ జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఈ తీవ్రవాదులు సాధిస్తారన్న ఆశ నాకేకాదు. మెడమీద తలకాయ వున్న ఏ మనిషికీ వుండదు.

ఈ వాస్తవం తెల్చినాసరే. కొండపల్లి సీతారామయ్య జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమన్న నిశ్చితాభిప్రాయం నాది. ఆయనటిప్పుడు లేచితిరగగల్గేశక్తి లేదనేది అందరికీ తెలుసు; ఏ అడవుల్లోనో లేక ఏ మహానగరంలోనో మూడపేర్లతో, ఒడిగిపోతున్న ప్రాణాన్ని ఉగ్గబట్టుకొని బ్రతుకుతున్న ఆ వృద్ధ కొదమసింహం. నోరు వాయిలేక, అడవులకల్లి ఒడిలో, అక్కడి చెట్టుపుట్టల్లో రాముా ఒకడుగా అమాయకంగా, అనాగరికంగా బ్రతికే మూగజీవులను ఇంతపెద్ద రాష్ట్రప్రభుత్వంపైకి వేటకుక్కలుగామార్చి ఉసిగొల్పగల్గుతున్న అయన ప్రతిభకు జోహార్లర్పించకతప్పదు.

దశాబ్దాల పోరాటం సాధించిన ఫలితం సున్నా అయినా. ఈ చరమదశలోనూ తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడివున్న అయన సంకల్పబలానికి జేజేలు పల్కడం న్యాయం.

ఆ సీతారామరాజు పోరాటానికి, ఈ సీతారామయ్య సమరానికి ప్రేరేపణ ఒక్కటే. అయనానాడు తెల్లదొరల నిరంకుశ, నిరంకుశ పరిపాలన నుంచి తనజాతి నైన మన్యంప్రజలను కాపాడడానికి బాణం గురిచూస్తే. ఈయనీనాడు నల్లదొరల దోపిడీల నుంచి అదే గిరిజనులను రక్షించడానికి తుపాకి ఎక్కుపెట్టాడు ఇద్దరి పోరాటం వెనుక వ్యక్తిగత స్వార్థంలేదు; భీరుత్వం లేదు; తుదికంటూపోరాడే నిర్ణయదృఢత్వం తప్ప వెనుకడుగువేసేమానసిక దౌర్బల్యం లేదు; అణచివేత చర్యలద్వారా అణగారిన ప్రజానీకాన్ని తమ కాలికింద చెప్పుల్లాగా అదిమిపట్టి వుంచాలన్న పాలకుల వైఖరికి, హింసావాదమే శరణ్యమన్న నిశ్చితాభిప్రాయం ఇద్దరిదీ; పోరాటలక్ష్యం సాధించడానికి తమ ప్రాణాలను గడ్డిపోచలుగా ఎంచి కదనరంగంలో దుముకడంతోపాటు. తమ తోటివారిని సైతం అంతటి ప్రాణ త్యాగధనులుగా తయారు చేయగల మహత్తు ఇద్దరిలోనూవుంది.

—తరువ 10 వ పేజీలో

డోలేంద్ర

పురపాలకసంఘ కార్యాలయము, నెల్లూరు

ఆర్. ఓ. సి. నెం 12/90.ఇ1 27-6-90 తేది

అత్యవసర టెండరు నోటీసు

నెల్లూరు పురపాలకసంఘమునందు ప్రజారోగ్య పనులు చేయుటకు, సీలు వేయబడిన టెండరు, నమోదుకాబడిన మున్సిపల్ కాంట్రాక్టర్ల, నుండి కమీషనరు వారిచేగాని లేక వారి వలన అధికారము పొందిన వారిచేగాని, తేది 6-7-90 సాయంత్రం 3.00 గంటలవరకు స్వీకరించబడును స్వీకరించబడిన టెండర్లు, అదేరోజు సాయంత్రం 3.30 గంటలకు ఆ పూటికి హాజరుకాబడిన టెండరుదారుల సమక్షమున తెరవబడును టెండరు షెడ్యూలు ధనుము కార్యాలయము పనిచేయు వేళలలో నిర్ణయించిన గడువులోపల చెల్లించవలయును నరకు షెడ్యూళ్ళకు చెల్లించిన ధనుము వాపసు యివ్వబడదు, టెండరు ధరావత్తు సొమ్ము పురపాలకసంఘ ఖజానాలోగాని లేక డిమాండు డ్రాఫ్టు రూపమునగాని చెల్లించి టెండరుతోటి జతపరచవలెను. అట్లు జతపరచని మరియు సకాలములోరాని టెండరు, నిరాకరించబడును టెండరు ఆమోదించుటకుగాని, నిరాకరించుటకుగాని కౌన్సిలు వారికి పూర్తిఅధికారముకలదు ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును

(1) టెండరు షెడ్యూలు ధనుముచెల్లించు ఆఖరు తేది : 3-7-90

(2) టెండరు షెడ్యూలు జారీచేయు తేది : 5-7-90

(3) టెండరు దాఖలా చేయు తేది : 6-7-90 మధ్యాహ్నం 3.00 గంటల వరకు

(4) టెండరు తెరచు తేది : 6-7-90 మధ్యాహ్నం 3.30 గం॥ పైన.

వరుస నెం	పనివివరము	అంచనా మొత్తము	ధరావత్తు సొమ్ము	షెడ్యూలు ధర
(1)	చింతారెడ్డిపాలెం రోడ్డుకు గ్రావెలు రోడ్డువేయుట	రు. 87,000/-	రు. 925/-	రు. 20/-
(2)	ట్రంకురోడ్డు దక్షిణవైపు మరియు తూర్పు వైపు రైల్వే లైను నుండి బృందావనం రోడ్డు వరకు మున్సిపల్ రోడ్డు మార్జిన్ పెరుట్టుడి కాలిబాటలు నిర్మించుట	రు. 1,25,500/-	రు. 3160/-	రు. 100/-

మునిసిపల్ ఇంజనీరు

నిర్ధారించడం కష్టమైనా, నివారించడం సులభమైన వ్యాధి - ఫిట్స్

ఫిట్స్ అనేది మనలో ప్రతిఒక్కరూ చూడటం లేక వినడం జరుగుతుంది. ఫిట్స్ ఒకరకమైన మెదడుకు సంబంధించినవ్యాధి అన్నిరకాలైన వయసులలో ఈ ఫిట్స్ రావచ్చు. సాధారణంగా ఈ వ్యాధి వున్న వారు ఉన్నట్లుండి ఒక్కసారిగా స్పృహ లేకుండాపడిపోవడం, కాళ్ళు చేతులు గట్టిబడి తపవాత కొట్టుకోవడం, 5 నుండి 10 నిముషాలలో కాళ్ళు చేతులు కొట్టుకోవడం తగ్గి స్పృహరావడం జరుగుతుంది. ఈ క్రింద చెప్పబడినరకంగాకూడా ఫిట్స్ వచ్చే అవకాశం వుంది.

శరీరంలోని ఏదైనా ఒక భాగం మాత్రమే కొట్టుకోవడం(ఒకచేయి లేక ఒక కాలు), ఉన్నట్లుండి స్పృహలేకుండా పడిపోవడం, ఉన్నట్లుండి తెలియకుండా మాట్లాడడం, తర్వాత మాట్లాడింది గుర్తులేకుండాపోవడం, చిన్నపిల్లలలో (4 సం॥ లోపువారిలో) జ్వరం వచ్చినపుడు శరీరమంతా కొట్టుకోవడం (ఫెబ్రైల్ కన్వల్షన్స్)

ఫిట్స్‌రావడానికిగల కారణాలను శాస్త్రవేత్తలు అన్వేషించారు. అవి ఇవి—

పుట్టుకలో గాయం (డెలివరీలో తలకి దెబ్బతగలడం), తలకుదెబ్బతగలడంవల్ల, మైనంజైటిస్, ఎన్సిఫెలిటిస్ వ్యాధులవల్ల; సెరిబ్రోవస్క్యులర్ ప్రమాదం (స్ట్రోక్) వల్ల, మెదడులోని ట్యూమర్ కారణంగా, హైపోగ్లుకోమియా మూలంగా ఫిట్స్‌వచ్చే అవకాశంవుంది ఇవికాక ఏకారణమూ బయటకు తెలియకుండా ఫిట్స్‌వచ్చేందుకు అవకాశముంది

ఫిట్స్ వ్యాధిని గుర్తించడమెట్లా?


అన్నిటికన్నా ముఖ్యమైనది ఫిట్స్ వచ్చినప్పుడు దగ్గరుండి గమనించడం. ఎందుకంటే రోగానికి ఆ దుకాటులోవున్న ఏవిధ పరీక్షలవలన 60-70 శాతం మందిలో మాత్రమే ఫిట్సును నిర్ధారణ చేసేవీలుంది. ఫిట్సును గమనించినవ్యక్తి ద్వారా వివరాలు తెలుసుకోవడంవల్ల 90-95 శాతంమందిలో ఈ ఫిట్సును నిర్ధారణ చేయవచ్చు.

డాక్టర్ వి. ఎస్. రెడ్డి
ఎం. డి. ఎ. బి. బి. ఎం. ఎస్,
సైకియాట్రిస్ట్
పొగతోట - నెల్లూరు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఫిట్స్ వచ్చి తెలియకుండా పడిపోయేటప్పుడు వారినిపట్టుకొని నెమ్మదిగా పడుకోబెట్టాలి కాళ్ళు, చేతులు కొట్టుకొని దెబ్బలు తగలకుండా ప్రక్కన ఉన్న వస్తువులను తీసివేయాలి. నాలుకను కొరుక్కోకుండా మెత్తటి వస్తువును (గుడ్డ) పళ్ళ మధ్యలో పెట్టాలి తలక్రింద దిండు వంటి వస్తువ

—తరువ 8వ పేజీలో



ONIDA CTV/VCR
SOLIDAIRE
CTV/ B & W TV
BUSH
CTV/B & W TV
Authorised Dealers :
Sales & Service
Phone : 5394

SRIDEVI AGENCIES
Near Corporation Bank,
Trunk Road, Nellore 524 001.

ప్రభుత్వోద్యోగులకు సులభ వాయిదాల పద్ధతిపై ఏర్పాటు చేయబడును

ప్రపంచబ్యాంక్ దయతలిస్తే...

జిల్లాలోని తీరగ్రామాల పంట పండుతుంది!

ప్రపంచ బ్యాంకు బృందం నెల్లూరులో పర్యటించి వెళ్ళింది. శ్రీహరికోట, వరగలి వంటి ప్రాంతాలలో ఇర్రడు నిపుణులు పర్యటించి, స్థానికసమస్యలను, తుఫాను వల్ల కల్గే కష్టనష్టాలను అవగాహన చేసుకుని వెళ్ళారు. కలెక్టర్ శ్రీ కె. రాజు ఆ నిపుణుల పర్యటనను చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఆ మేరకు శ్రద్ధతీసుకున్నారు. దాదాపు వారంరోజులపాటు జిల్లా అధికారయంత్రాంగాన్నంతటినీ సమాయత్తంచేసి వారికి స్వాగత సత్కారాలు జరిపాడు. వీటన్నింటినీమించి వారికి కావల్సిన నివేదికను సమర్పించారు.

జిల్లాలోని తీర గ్రామాలన్నింటినీ తుఫాను దాడుల నుంచి రక్షించడానికి 220 కోట్ల రూపాయలఖర్చు అంచనాతో చేపట్టవలసిన పనుల ప్రాజెక్ట్ రిపోర్ట్ అది.

జిల్లావార్తలు

ఉప్పుకాలువపై వంతెనలు, 5 కిలోమీటర్ల పరిధిలో చెట్ల పెంపకం, సైక్లోన్ షెల్టర్ల నిర్మాణం, రోడ్డు వసతి, మంచినీటి సౌకర్యాలు, లోతట్టు గ్రామాలకు సమాచార వ్యవస్థవంటి పథకాలు ఎన్నో ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో పొందుపరచారు.

ప్రపంచ బ్యాంకు దీనికి ఉదారంగా ఆమోదముద్ర వేయడానికి సమ్మతిస్తేమాత్రం జిల్లాలోని తీర గ్రామాల పంటపండుతుంది. టౌనులో కూడా లేని సౌకర్యాలు వారికి అందుబాటులోకి వస్తాయి. ఎంతపెద్ద తుఫాన్ ముంచుకు వచ్చినా తీర గ్రామాలలో నిశ్చింతగా, నిర్భయంగా కాలం వెళ్ళబుచ్చే వీలు దొరుకుతుంది.

వెన్నా రెడ్డిగారికి ఏ సుముహూర్తంలో ప్రపంచ బ్యాంకు సహాయం అర్థించాలన్న తలంపు కల్గిందోకాని, అది కోస్తాజిల్లాలకు

—తరువాత 10 వ పేజీలో



పొదలకూరు యూత్ సెంటర్ తరపున కరాటేవీరుడు దేవానంద్‌కు సన్మానం చేశారు; ఆ సభలో సెంటర్ కార్యదర్శి మనోహర్, అధ్యక్షుడు గాదేని రమణయ్యనాయుడు, హోంగార్డ్సు ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, వి. ఆర్. కాలేజి లెక్చరర్ రామకృష్ణారెడ్డి, దేవానంద్.

రోడ్డుమీదకు పోయినవాడు ఇంటికి తిరిగివస్తాడన్న నమ్మకం లేకుండాపోతున్నది!

రోడ్డు ప్రమాదాలు, దారుణమైనచావులు నిత్యం సర్వసాధారణమైపోయాయి. ఇంటి వారి దారక్కు ముందు అనేది పాత సామెత. రోడ్డుమీదకు పోయినవాడు ఇంటికి తిరిగి రాడు అని ఆ సామెతను కొత్తగా చదివించుకోవలసినట్లు వుంది. రోడ్డుమీద కాలి నడకగాని, ద్విచక్రవాహనం సవారిగాని యమపురికి ప్రయాణమా అన్పిస్తున్నది. రోజూ రోడ్డుచావులనుచూస్తూనే వుంటూనే వున్నాము. చదువుతూనే వున్నాము! కానీ గత నెలనుంచే ఈ క్రింది సంఘటనం వంటివి చాలా అరుదు.

యముని మహిషాలుగా మారుతున్న లారీలు

పదిరోజుల క్రితం జరిగిన దారుణ సంఘటనలు గాని కావలిలో ఒకలారీక్లీనరు ఎరియగిరికి పోవడానికి నెల్లూరు బస్టాండు దగ్గర ట్రంకురోడ్డు మీద నిలబడి వున్నాడట! వెనుకనే మరో లారీవచ్చి అతనిని గుద్దేసి వెళ్ళిపోయిందట. రెండు కాళ్ళు నలిగిపోయి రక్తం వెల్లువలౌతూ, ఆస్పత్రిలో చేర్చి ప్రాణంకాపాడమని ఆర్తనాదంచేస్తూ, ప్రార్థిస్తూ పడివుంటూ, ప్రతిమాలాడుతూ, దీనాతిదీనంగా అర్థిస్తూ, గింగిరాలు తన్నుకుంటూ వుంటే అతని చావుకేకలను వింటూ శిలా ప్రతిమల్లా నిర్జీవంగా చూస్తూ అక్కడ వున్నవారి హృదయాలలో ఒక్కటీ కరిగి అతని ప్రాణాన్ని కాపాడుదామనుకోలేదు. అది రాత్రి మూడు గంటల సమయం! అందువల్ల అక్కడ లేనవారు చాలా తక్కువగా వుంటారు. ఆ తక్కువమందిని కూడా కరుణ దయతోనిండి, రక్తమాంసాలతో కూడిన హృదయాలున్నట్లు కనిపించలేదు. వారివి పాషాణ హృదయాలనుకోవాలి; వారిని పాషండులనుకోవాలి. వారుపశువులైతే, వారి హృదయాలు మానవతతో నిండినవైతే అతనిని ఆస్పత్రిలో చేర్చిద్దామని ఒక్కరికైనా బుద్ధిపుట్టివుండదా? నాలుగు గంటలసేపు నడిరోడ్డులో రక్తపుమడుగులో ఆర్తనాదాలుచేస్తూ అలసిపోయి ప్రాణంపోయిన అశువులుబాసిన్నా ఆ దురదృష్టవంతుణ్ణి ఉదయం 7 గంటలకు రిక్షా కార్మికులు ప్రక్కనేవున్న ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారట అగను అక్కడ హరి అన్నారు.

ఈ దారుణ సంఘటనను గూర్చి తెలిసినప్పుడు ఎవరిహృదయాలైనా స్తంభించిపోవా? ఎవరి కండ్లయినా చెమ్మగిల్లవా? ఎందువల్లనో కావలిలో పట్టపగలు హత్యలు, హింసాత్మకకృత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయి. 1985 ఎన్నికలలో నాటి శాసనసభ్యులు తెలుగుదేశం అభ్యర్థి అయిన పొంకి రెడ్డి కోటయ్య కావలిలో ట్రంకురోడ్డుమీదనే దారుణంగా హత్యగావింపబడ్డారు. అప్పటినుంచి ఎన్ని హత్యలో, ఎన్ని హత్యాప్రయత్నాలో చెప్పలేము. ఈ హత్యలు, రక్తపు మడుగులు చూసియూ జనాలకు ఇవి వారికి మామూలు దృశ్యాలైపోయినట్లున్నాయి. లేకుంటే ఒకమనిషి ప్రమాదానికి గురియై, నడిరోడ్డులో రక్తపుమడుగులో విలవిలతన్ను

—తరువాత 10 వ పేజీలో

పెండ్లిండ్లు

శ్రీధర్-లక్ష్మీశిరీష


చేపట్టినపనిని పూర్తి చేసిందాకా వదలి పెట్టని, పట్టుదలలో విక్రమార్కుడి వారసుడు, నెల్లూరు జిల్లాలో దేశంలోనే నాంది పల్కిన అభ్యుదయ రైతు ఒప్పె నాస్తుండని రేడియో టీవీల కెక్కినా-సముద్రపు ఒడ్డున గడిలో వేసుకొని రొయ్యల పారంలో గడపిన మొండి మనిషి, నవ్వుతప్ప చిరాకు కన్పించని నిర్మల స్వభావి, కుడిచేత్తోచేసే సాయం ఎడమ చేతికి తెలియకుండా కాపాడుకొని, సామంతు బ్రదర్సులో 'చెడబుట్టినవాడు' గా పేరుపొందిన ఉదార స్వభావి- శ్రీ సామంతు గోపాలరెడ్డి తనయుడు, బుద్ధిమంతుడైన యువకుడు శ్రీధర్ రెడ్డి; కోరా కోచింగ్ సెంటర్ యాజమాన్య పంచకంలో ఒకరు; విద్య, వినయ, సంపదలు మూర్తీభవించిన వ్యక్తి శ్రీ పెనుబోలు రాజగోపాలరెడ్డి తనయ లక్ష్మీశిరీషం వివాహం 18 తేదీ టిటిడి కళ్యాణ మంటపంలో వేడుకగా జరిగింది. రెండు, మూడు వేల మంది అహూతులలో ఒక్కడుకూడా రెండు నిముషాలపైకం వేచి వుండాల్సిన అవసరంలేకుండా భోజన ఏర్పాట్లుచేశారు. గోపాలరెడ్డిగారి క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధ కార్యదక్షత ఆ పెళ్ళి ఏర్పాట్లలోనే ప్రస్ఫుటించాయి.

శివ ప్రియుడు

ఆస్తేపతి అన్న సూక్తి సజీవ ఉదా

—తరువాత 10 వ పేజీలో

సులభ వాయిదాలలో లభించును.



KONARK TV
(GRINDIC-WEST GERMANY TECHNOLOGY)

వివాహాది శుభకార్యములకు మావద్ద వీడియో కవరేజ్ కలదు.
వివరములకు Ph:7405
SOME THING SPECIAL
PINAKINI SUPER MARKET.
TRUNK ROAD, NELLORE.

Phone : 8712
న్యూటన్ కోచింగ్ సెంటర్
(రెసిడెన్షియల్ కాలేజి)
మద్రాసు బస్టాండ్ ఎదురుగా
వహాబ్‌పేట-నెల్లూరు.
సీనియర్ ఇంటర్ & జూనియర్ ఇంటర్
(BiP & M P)
క్లాసులు ప్రారంభం
IVth బ్యాచ్ 7-7-90
Vht బ్యాచ్ 15-7-90
అడ్మిషన్లు జరుగుచున్నవి.
కరెస్పాండెంట్

జవహర్ భారతి స్వయంప్రతిపత్తి కళాశాల
కావలి.524 202
మా కళాశాలలో 1990-91 విద్యాసంవత్సరంలో ఉన్న తాత్కాలిక ఖాళీలలో పార్ట్-టైమ్ లెక్చరర్ల నియామకము కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి ఈ క్రింది సబ్జెక్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
1. కెమిస్ట్రీ-ఆర్గానిక్ కెమిస్ట్రీ స్పెషలైజేషన్
2. స్టాటిస్టిక్సు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమానుసారంగా జీతం చెల్లించబడును. అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికేట్లతో 8-7-1990 ఆదివారం ఉదయం 10 గంటలకు కళాశాల ప్రిన్సిపాల్‌గారి ఆఫీసులో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావలయును
ప్రిన్సిపాల్



మమత ఎడ్యుకేషనల్ అకాడమి
ఇంగ్లీషు మీడియం విద్యాలయం
కలెక్టరాఫీసు ఎదురు, ఆచారివీధి, నెల్లూరు
'చూచి రమ్మంటే-తెలిసి మొక్కు' అన్నారు పెద్దలు కనుక ఓ తల్లిదండ్రులారా వచ్చిచూచి మీకు నచ్చితే మీ చిన్నారులను తీర్చిదిద్దే అవకాశాన్ని మాకివ్వండి
11-6-90 నుండి క్లాసులు ప్రారంభమైనవి.
LKG నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
హాస్టలు వసతి కలదు.
1 నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో కోచింగ్ క్లాసులు జరుగుచున్నవి. ఇదే సంవత్సరం నుండి ఇంటర్ కోచింగ్ తరగతులు ప్రారంభమగును
ARCHANA
ప్రొఫెసర్ పి. యస్. కృష్ణమూర్తి డైరెక్టర్

KORA

Institute of Engineering & Medical Entrance Coaching

TEKKEMITTA - NELLORE-524 003

Once Again we have Proved ourselves As No. 1 in the State in the 1990 EAMCET Results.

We congratulate the following Top Rankers who kept our Flag at greater heights of Glory.

ENGINEERING

1	N. H. Arifunisa	27489	14
2	S. Anil kumar	43510	68
